

సడన్‌బ్రేక్‌తో సిటీబస్సు ఆగటం, కిటికీ ప్రక్కగా కూర్చున్న కృష్ణమూర్తి తల కిటికీకి గుద్దుకోవటం, అతనికి మెలకువ రావటం, అన్నీ ఒకేసారి జరిగిపోయాయి. అప్పటికే బస్సులోని చాలామంది జనం దిగిపోయారు. కాళ్ల దగ్గరున్న ట్రావెలర్స్ బేగును భుజానికి తగిలించుకొని కంగారుగా బస్సు దిగాడు. దిగుతూనే రైల్వేస్టేషన్ బిల్డింగ్ పైనున్న గడియారాన్ని చూసి తన నడకను పరుగుకింద మార్చాడు.

బుకింగ్ కౌంటర్ దగ్గరి లైను మధ్యలో జొరబడాలని ప్రయత్నించాడు. ఇద్దరి ముగ్గురి చేత చివాట్లు తింటేగాని, అందరూ తనలాగ తొందరలో ఉన్నవాళ్లేనన్న ఆలోచన రాలేదతనికి. చేసేదిలేక లైను వెనుక చేరాడు.

వెనకనుంచి ఎవరో తన నడుంమీద మెల్లిగా తట్టినట్లయి అటు చూశాడు. ఎడంచేత్తో కుడిచేతి మోచేతిని పట్టుకొని, కుడిచేతిని చాచి, దీనంగా అర్థిస్తున్నాయి రెండు చిన్నకళ్లు.

ఛా ఛా మరేం పన్లేపోతే సరి చిరాగ్గా గసురుకొన్నాడు. టికెట్‌తోపాటు తిరిగివచ్చిన నోట్లు, చిల్లర లెక్కెట్టుకొనేందుకైనా టైంలేక అలాగే జేబులో పడేసుకున్నాడు.

అప్పుడే మరోసారి ఆ చిట్టిచేతులు తనను తట్టాయి. పట్టించుకోకుండా పరుగు పెట్టాడు. ప్లాట్‌ఫారం మీదకు చేరేసరికి తానెక్కవలసిన రైలు బయల్దేరి పోయింది. చివరి పెట్టెలోంచి గార్డు ఊపుతున్న పచ్చజెండా కూడా వెక్కిరిస్తూ ప్లాట్‌ఫారాన్ని దాటేసింది.

రైలు తప్పిపోవటానిక్కారణమైన బస్సును, బస్సులోని కండక్టరును, టిక్కెట్టు కొనకుండా ప్రయాణం చేసిన బస్సుపాసెంజర్లను, వాళ్లను పట్టుకున్న ఆర్.టి.సి. చెకింగ్ ఉద్యోగులను, బుకింగ్ కౌంటర్ దగ్గరిలైనును... ఒక్కొక్కరినే తిట్టుకొంటూ ఎంక్వైరీ కౌంటర్ వైపు కదిలాడు.

'రైలు తప్పిపోయిందాసార్' పలకరింపు వచ్చినవైపు చూశాడు. ఇందాకటి చిన్నవాడే మాసిన చారికలతో సహజమైన తెల్లదనాన్ని పోగొట్టుకున్న పొట్టి వర్టు, వదులుగా ఉండి మొకాళ్లు దాటి పోతూ జారుతున్న చిరుగుల నిక్కరు- ఈ రెంటి మధ్యా నిగనిగలాడుతూ తొంగిచూస్తున్న పొట్ట! శుచిగా పోయన గుర్తులు కనిపిస్తున్నా, మొఖం చూస్తే నల్లవాడేం కాదు అనిపిస్తుంది. గుంటలుపడ్డ చిన్నకళ్లు సంగా కనిపించినా, నిర్భయంగా చూస్తునా

పరిశీలనగా తననే చూస్తున్న కృష్ణమూర్తితో 'విజయవాడ వైపు వెళ్లాలా సార్. రెండు గంటలగ్గాని బండిలేదు' అన్నాడు.

విన్నా, ఆ మాటల్నేం పట్టించుకోకుండా ముందుకు పోబోయాడు. ఇందాక కౌంటర్ దగ్గర తిరిగి వచ్చిన డబ్బు లెక్కచూసుకోలేదని గుర్తొచ్చిందప్పుడు. తీరా చూస్తే- రెండు రూపాయలు తక్కువ వస్తోంది లెఖ్ఖ. అంతా ఎక్కడ పడితే అక్కడే మోసం అనుకుంటూ మళ్లీ జేబులో పడేసుకొని కౌంటరువైపు బయల్దేరాడు కృష్ణమూర్తి.

'సార్ రెండురోజుల్నుంచి ఏమీ తినలేదు. మా అమ్మకు మందుకొనాలి. సార్ సార్' అంటూ జాస్తూ వెనకే రాసాగాడు ఆ చిన్నవాడు.

కృష్ణమూర్తికి కోపం వచ్చింది. ఛ... చిన్నప్పట్నుంచీ అడుక్కోవటం అలవాటై సోమరి వెధవలు తయారౌతున్నారు. అని కసుక్కొని 'ఏం ఎందుకివ్వాలా నీకు? ఏమంటావని? కుంటివాడివా? గుడ్డివాడివా? దుక్కలా ఉన్నావ్. ఎక్కడైనా పన్లేసుకోరాదూ?' గట్టిగా గసిరేసి. విసవిసా వెళ్లిపోయాడు.

టికట్ కాన్సిల్ చేయించుకొని రెండో తరగతి వైటింగ్ రూంలో ఓ కుర్చీలో కూలబడ్డాడు.

వెధవ రికమండేషను లెటరు కోసం ఆ ఊర్లో దిగకపోతే, తనకీ అవస్థ ఉండేది కాదు. తండ్రి చెప్పిన ఆ పెద్దమనిషి ఊర్లోనే లేక పోవటం, రైలు తప్పిపోవటం... బయల్దేరిన వేళ బాగున్నట్టులేదు.


ఆలోచిస్తూ ఎదురుగా చూశాడు. వైటింగ్‌రూం అవతల గుమ్మం వారగా నించొని తన వైపే చూస్తున్నాడు ఇందాకటి పిల్లవాడు.

వాడిని చూస్తూంటే కృష్ణమూర్తికి జాలేయటానికి బదులు అరికాలి మంట నెత్తికెక్కినట్టుంది. చిన్న- పెద్ద, ముసలి- ముతక, వయసూ- సెక్సూ తేడా లేకుండా... ఛ... ఛ... కేవలం అబద్ధాలతో అడుక్కొనేవాళ్ల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతుంది. అడుగడుక్కీ అడుక్కొనే వాళ్లే. ఇలాంటి కుఱ్ఱాళ్ళ విషయం మరీ ఆలోచించాల్సిందే. మేయబోతే ఎద్దుల్లోకి- దున్నబోతే దూడల్లోకి అనేట్టు తయారౌతున్నారు. అడుక్కోవటాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధిస్తే గాని, దీనికి పరిష్కారంలేదు.

అడుక్కొనే వాడికి ఆత్మగౌరవం లేకపోతే, ఇచ్చేవాడికి ఇంగితం ఉండొద్దా? కనీసం తనలాంటి యువకులైనా ముష్టిని ప్రోత్సహించకుండా ఉంటే కొంత కాలానకైనా మార్పు రాకపోదు ఆలోచిస్తూన్న కృష్ణమూర్తిని కసక్కున కుట్టిందో నల్లి. దాన్ని పట్టి కిందపడేసి బూటుకాలితో కోపంగా నలిపేశాడు. అంతవరకు కూచున్న కౌన్ ఛైర్‌వైపు అసహ్యంగా చూస్తూ బైటకు నడిచాడు.

అతనెప్పుడు వస్తాడా అని ఎదురు చూస్తున్న మిత్రుడు మళ్లీ వెంటపడ్డాడు.

'ఏరా, మళ్లీ మొదలెట్టావ్?. ఇందాక చెప్పాగా- నీలాంటి గాలిగొడ్డు వెధవలకు ఏమి






ఇవ్వనని. చదువుకొని బాగుపడఎలసిన వయ
అదుక్కోవటం అలవాటైతే అదర్శవంతులె
అవుతార్రా. కష్టపడి పైసా సంపాదిస్తే
స్తుంది దానివిలువ.' అని కృష్ణమూర్తి అ
దో లేదో అతని మాట అందుకున్నాడు
కుర్రాడు.

'సార్ అందుకేసార్ మీకోసం ఇంతవ
నించున్నాను. ఆ వైటింగ్ రూం దగ్గరున
ఉ నన్ను లోపలికి రానివ్వలేదు సార్!
కష్టపడ్తాను సార్. మీరేపని చెప్తే ఆ పని
ను. ఏ పని నేర్పించినా నేర్చుకుంటాను. ఎ
డికి రమ్మన్నా వచ్చేస్తాను'. ఈసారి వాడి
ల్లో నీళ్లు! గొంతులో దీనత్వం చోటుచేసు
న్నాయి.

వాడు డబ్బులు అడిగి ఉంటే చెయ్య
డని పనిని చేస్తున్నందుకు వాణ్ని తిట్టి, ఉన
భావాల్లో తనను తాను చిత్రించుకొంటూ
ర్యాలు వర్ణించేవాడే కాని, ఊహించని వి
గా ముష్టి కుర్రాడు తను అన్న మాటని
కొని పని ఇప్పించమని అడగటంతో ఏమీ
తోచక తడబడ్డాడు.

క్షణం ఆగి మళ్లీ వాడే చెప్పటం ప్రా
రంభించాడు. 'ఇందాక మీరన్నట్టు కుంటో
గుడ్డోడినో అయితే ముష్టి అయినా దొరకేదే
కాని, నేను బ్రతకలేనోడిని. జబ్బుతో ఉ
అమ్మను బతికించుకోలేనోడిని. నేను మ
తరగతి చదువుతుండగా ఓ రోజు మా న
చిత్తుగా తాగి, ఇంటికి వస్తూ మైకంలో లా
అడ్డంపడి చచ్చిపోయాడు. నాన్న చేసిన అప్పు
తీర్చటానికి ఇంట్లోని ఒక్కొక్క సామాను అ
మ్ముకున్నాం. జ్వరంతో బాధపడుతున్న చ
చెల్లాయికి మందుకొనాలని అప్పు అడి
మళ్లీ తిరిగి ఇవ్వలేమని ఎవరూ సాయప
డు. జ్వరం, విరోచినాలతో విపరీతంగా బా
ధ్తూన్న చెల్లికోసం- ఇంటికి దూరంగా ఉ
ఈ స్టేషన్‌లో మొట్టమొదట ఈపని చేయ
ప్రారంభించాను. కాని... చెల్లి చచ్చిపోయి
మొట్టమొదట అప్పటినుంచి బెంగతో అ
మంచం పట్టేసింది. ఏడోతరగతి మూడుసా
తప్పిన అన్నయ్య ఇంటి పట్టునే ఉండ
స్నేహితులతో చీట్లపేక ఆడ్తాడు, సిగరె
తాగుతాడు. సినిమాలకు పోయి ఏ రా
ఇంటికి చేర్తాడు.

అమ్మ దెబ్బలాడితే- అమ్మను కూడా కొ

## అరుగుట

మాఫ్యాను వాయిదాల పద్ధతి
కొన్నదని ఎలా ఊహించగ
వోయ్?" శ్రీనును అడిగాడు
రావు.

"అం...ఏంలేదు. కాసేపు
కాసేపు ఆగుతుంటేనూ" చెప
శ్రీను.

- పద్మశ్రీ (మాణిక్యారం)

## సంబరం

రామయ్యా! పైసా ఖర్చు లేక
పొలం దున్నించేశావట..ఎలా?"
గాడు వెంకయ్య

"ఓ రెండు శిలా విగ్రహాల్ని పొల
పాతించి పురావస్తుశాఖ వారికి క
పెట్టాను. అంతే వాళ్ళొచ్చి
అంతా దున్నేశారు" సంబరంగా
చెప్పాడు.

పద్మశ్రీ(మాణిక్యారం)

శాడు సార్. పాపం... అమ్మ... ఏడుస్తుం
కి వెల్లి మాస్టారితో చెబుతుంది. నాకు మళ్లీ
చదువు చెప్పమని, నన్నైనా బాగుచెయ్యమని.

మీరు చెప్పండిసార్... బ్రతకటానికి
నేనిప్పుడు చదువుకోవాలి? సంపాదించాలా?
పన్జేస్తానంటే- చిన్నవాడివి పొమ్మంటారు. అడు
క్కుంటే... ఛీ... పొమ్మంటారు. ఏం చేసైనా మా
అమ్మను సుఖపెట్టాలి. మా చిన్నవాడు మంచి
వాడు అని అమ్మ సంతోషించాలి సార్. మీరే
పని చెప్పినా చేస్తాను. నన్ను నమ్మండి సార్!
నన్ను నమ్మండి.

కృష్ణమూర్తి చేతులు పట్టుకొని
న్నాడు, ఏడుస్తున్నాడు ఏదో చెప్పాలని
కదపబోయాడు కృష్ణమూర్తి.

అంతలోనే... అనుకోని సంఘటన
నుంచి వచ్చిందో ఓ నడివయస్కురాలు
ఫళాన తన ఎదురుగా ఉన్న పసివాడి
పుచ్చుకు లాగింది. వాడి లెంపలు
చింది. 'పరువు తీశావు కదురా. పక్కం
లక్ష్మి చూసి చెప్పకపోతే నువ్వు వెలగబెడుతున్న
వెధవ పని ఇప్పటికీ తెలిసేది కాదు.
కు మన బ్రతుకిలిలా రోడ్డు ఎక్కాయిరా. కన్న
పిల్లలకు కడుపు నింపలేని తల్లి కళ్లు పొడు
చుకు చావటమేమేలు' ఆవేశంతో ఊగిపోతూ
అక్కడా, ఇక్కడా చూడకుండా పిల్లాడిని
కొడ్తోంది. బక్కచిక్కిన ఆమెలో అంతబలం
ఎక్కడిదో? ఆమెను, ఆమె ప్రవర్తించే తీరును
చూస్తుంటే, బ్రతికి చెడిన మనిషిలా అనిపి
స్తోంది.

ఒక్కసారి పరిసరాలు గమనించాడు కృష్ణ
మూర్తి. ఇంత జరుగుతున్నా ఎవరికీ ఏమీ
పట్టినట్టులేదు. అటూ, ఇటూగా అందరూ అన్నీ
చూస్తున్నా, దేన్నీ పట్టించుకోవటం లేదు.

ఆ ఫ్లాట్‌ఫారం మీదకు రైలొచ్చి ఎప్పుడా
గిందో గమనించని కృష్ణమూర్తి వాస్తవస్థితికి
రాగానే కౌంటర్ వైపు పరుగులేశాడు. టిక్కట్టు
కొని రైలెక్కినా, కంపార్ట్‌మెంట్ లోపలకు వెళ్ళ
బుద్ధికాలేదు.

తననెవరో అనుసరిస్తున్నట్టే అనిపిస్తోంది
ఏక్షణాన్నైనా ఆ పిల్లవాడు మళ్లీ వస్తాడనే
భావన!

వస్తే... తనేం చేయగలడు? తనతో తీసుకు
వెళ్తాడా? వాడికో దారి చూపిస్తాడా? వాడి ఆక
లిమంటలు చల్లార్చటానికి మానవత్వపు
పన్నీరు చిలకరిస్తాడా?

తెల్లవారితే తనకు ఇంటర్వ్యూ. మళ్లీ
ప్రయాణం. తన ఇల్లు, సమస్యలు... సందే
హాలూ... భయాలు... అన్నీ తనకే పరిమితం.

కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కేవాళ్లు ఎక్కుతు
న్నారు. తమదారికి అడ్డంగా నిల్చున్నందుకు
విసుక్కున్నవాళ్లు విసుక్కుంటున్నారు. గమ్యం
చేరుకోవాలని బండెక్కేవాళ్లల్లో ఎవరితొందర
వాళ్లది.

రైలు గట్టిగా కూసి మెల్లగా కదలటం
ప్రారంభించింది. ఐదు రూపాయల నోటు జేబు
లోంచి తీసి, వ్రేళ్లకొసల్తో పట్టుకున్నాడు కృష్ణ
మూర్తి. పాపం వాడికి ఇదైనా ఇవ్వాలి. తాను
ముష్టిని ప్రోత్సహిస్తున్నాడా? కాదు సానుభూతి
చూపిస్తున్నాడంతే!

ఆ కుర్రాడి కోసం అతని కళ్లు వెతుక
తున్నాయి! గాలికి రెపరెపలాడుతున్న కృష్ణ
మూర్తి చేతిలోని ఐదు రూపాయల కాగితం
అతని వేపు చూస్తూ నవ్వుతోంది, వెక్కిరిస్తోంది.